




# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక — PEN POWER TELUGU DAILY — ప్రశ్నించడం మన హక్కు








సంపుటి : 11 సంచిక : 34 పేజీలు :12 సంపాదకులు : గంట్యాడ అప్పారావు ప్రచురణ : ఒంగోలు బుధవారం 9 అక్టోబర్ 2024 వెల : 5/-రూ॥

VOLUME :11 ISSUE : 34 PAGES :12 EDITOR : GANTYADA APPARAO PUBLISHED :ONGOLE WED 9 OCTOBER 2024 PRICE : 5/- RS

Simultaneously Published form Ongole, Kakinada, Visakhapatnam, Circulated by Srikakulam, Vizianagaram, Eluru, Vijayawada, Guntur, Nelloru, Chittur, YSR Kadapa, Kurnool, Anantapur


## జగన్ పై బుద్దా వెంకన్న ఫైర్

- ప్రజలు అల్లాడుతుంటే జగన్ ఏసీ గదిలో కూర్చున్నారన్న బుద్దా వెంకన్న
- వరద బాధితులను చంద్రబాబు ఆదుకున్న తీరు దేశానికే ఆదర్శమని వ్యాఖ్య
- ప్రజాధనాన్ని దోచుకున్న జగన్ నీతులు చెపుతున్నాడని విమర్శ



పెన్ పవర్ డెస్క్:ముఖ్యమంత్రి చంద్రబాబు వల్లే విజయవాడ ప్రజలు వరదల వల్ల బయటపడ్డారని టీడీపీ నేత బుద్దా వెంకన్న అన్నారు. విపత్తు సమయంలో చంద్రబాబు ప్రతి ఇంటికి మంచినీరు, ఆహారం అందించారని చెప్పారు. చంద్రబాబు ప్రజలను ఆదుకున్న తీరు దేశానికే ఆదర్శమని అన్నారు. ప్రభుత్వానికి వస్తున్న ప్రజల ఆదరాభిమానాలను

వివరాలు 2లో..


## మంత్రి నాదెండ్ల ఆధ్వర్యంలో స్వర్ణాంధ్ర@2047 సమీక్ష

- గుంటూరు జిల్లా కలెక్టరేట్ లో సమావేశం
- అమరావతి నిర్మాణం, సేవ, ఉపాధి రంగాలపై సమీక్ష
- స్వర్ణాంధ్రప2047 ప్రణాళిక కోసం సూచనలు తీసుకున్నామన్న మంత్రి నాదెండ్ల

వివరాలు 2లో..







# స్వర్ణాంధ్ర విజన్ డాక్యుమెంట్ గురించి ప్రధానికి వివరించా

- ముగిసిన చంద్రబాబు ఢిల్లీ పర్యటన
- రెండ్రోజుల పాటు సాగిన పర్యటన
- నితిన్ గడ్కరీని కలిసిన చంద్రబాబు
- అనంతరం కుమారస్వామితో కీలక సమావేశం
- విశాఖ ఉక్కు పరిశ్రమపై చర్చ

**పెన్ పవర్ డెస్క్:** రాష్ట్ర ఆర్థిక పరిస్థితి, గడిచిన ఐదేళ్లలో జరిగిన విధ్వం సం గురించి ప్రధాని మోదీకి వివరించినట్లు ఏపీ ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు తెలిపారు. రెండు రోజుల ఢిల్లీ పర్యటనకు నిన్న వెళ్లిన ఆయన అక్కడ మీడియాతో మాట్లాడారు. గత ఐదేళ్లలో కేంద్ర ప్రథకాలకు మ్యాచింగ్ గ్రాంట్ ఇవ్వలేదని ప్రధానికి వివరించానన్నారు. " స్వర్ణాం ధ్ర విజన్ డాక్యుమెంట్ గురించి ప్రధానికి వివరించా. పోల వరం డయాఫ్రం వాల్ పనులు త్వరలోనే ప్రారం భమవుతాయి. అమరావతికి ప్రపంచ బ్యాంకు నిధులు వచ్చేలా చూడాలని కోరాం" అని చంద్రబాబు తెలిపారు.

**విశాఖ రైల్వే జోన్ పనులకు త్వరలోనే శంకుస్థాపన**

"రాష్ట్రంలోని జాతీయ రహదారుల పెండింగ్ పనులు పూర్తి చేయాలని ప్రధానిని కోరాను. కేంద్రం నుంచి రావాల్సిన గ్యాస్ రాయితీ గురించి వివరించాను. డిసెంబరు నుంచి అమరావతిలో రోడ్లు, ఇతర నిర్మాణాలు ప్రారంభమవుతా యి. విశాఖ రైల్వే జోన్ గురించి మంత్రి అశ్వినీ వైష్ణవ్‌తో మాట్లాడాను. విశాఖ రైల్వే జోన్‌కు భూమి ఇవ్వలేక ఐదేళ్లు కాలయాపన చేశారు. మేం వచ్చాక విశాఖ రైల్వే జోన్‌కు భూమి కేటాయించాం. విశాఖ రైల్వే జోన్ పనులకు త్వరలోనే శంకుస్థాపన చేస్తారు. రద్దీ ఉన్న ప్రాంతాల్లో ఫోర్ లైన్లు వేయాలని రైల్వే మంత్రిని కోరాను. అమరావతి నుంచి విజయవాడ రైల్వే లైను కోరాం. మచిలీపట్నం నుంచి రేపల్లెకు రైల్వే లైన్ కనెక్ట్

వివరాలు 2లో..

### ఢిల్లీలో సీఎం చంద్రబాబు అధికారిక నివాసానికి వచ్చిన కేంద్రమంత్రి కుమారస్వామి

పెన్ పవర్ డెస్క్:ఏపీ సీఎం చంద్రబాబు ఢిల్లీ పర్యటన కొనసాగుతోంది. చంద్రబాబు కేంద్ర రోడ్డు రవాణా, రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీతో సమావేశమయ్యారు. అమరావతి అవుటర్ రింగ్ రోడ్, నేషనల్ హైవేల అభివృద్ధి తదితర అంశాలను ఈ సమావేశంలో చర్చించారు.

ఈ సమావేశం అనంతరం, ఢిల్లీలో సీఎం చంద్రబాబు అధికారిక నివాసానికి కేంద్ర ఉక్కుశాఖ మంత్రి కుమారస్వామి వచ్చారు. విశాఖ ఉక్కు పరిశ్రమను సెయిల్ (స్టీల్ అథారిటీ ఆఫ్ ఇండియా లిమిటెడ్)లో విలీనం చేయడంపై చంద్రబాబు, కుమారస్వామి మధ్య కీలక చర్చ జరిగింది. సెయిల్ లో విలీనం అనంతరం విశాఖ ఉక్కు పరిశ్రమ పరిస్థితి, కార్మికుల స్థితిగతులు మెరుగవ్వాలనే విషయాన్ని చంద్రబాబు కేంద్రమంత్రి కుమారస్వామికి స్పష్టం చేశారు.

## జనసంద్రంలా తిరుమల... గరుడ సేవకు లక్షలాదిగా తరలివచ్చిన భక్తులు

- అత్యంత వైభవంగా శ్రీవారి బ్రహ్మోత్సవాలు
- ఎంతో విశిష్టమైన గరుడ సేవ
- మాడవీధుల్లోని 231 గ్యాలరీల్లో క్రిక్కిరిసిన జనం
- తిరుమల అంతటా భారీ స్క్రీన్లు ఏర్పాటు చేసిన టీటీడీ



పెన్ పవర్ డెస్క్:తిరుమలలో శ్రీవేంకటేశ్వరస్వామి వార్షిక బ్రహ్మో త్సవాలు అత్యంత వైభవంగా జరుగుతున్నాయి. ఇవాళ ఎంతో విశిష్టమైన గరుడ సేవ జరుగుతోంది. తిరుమల

వివరాలు 2లో..

## ఇదీ చంద్రబాబు మార్క్ పాలన

- కాంట్రాక్టు ఉద్యోగులకు జీతాలు చెల్లించడం లేదన్న విజయసాయిరెడ్డి
- రూ. 400 కోట్లు ఇస్తున్నట్టు ప్రభుత్వం జీవో విడుదల చేసిందన్న సాయిరెడ్డి
- జీవో విడుదలైనా.. నిధులు మాత్రం హుళక్కి అయ్యాయని విమర్శ

వివరాలు 2లో..





# కాశ్మీర్లో కాంగ్రెస్ హర్యానాలో కమలం

## ఎగ్జిట్ పోల్స్‌కు భిన్నంగా రిజల్ట్స్

- హర్యానా పోస్టల్ బ్యాలెట్లో హస్తం హవా
- ఈవీఎం ఓట్లలో వెనుకబడ్డ కాంగ్రెస్
- ఒంటరిగా పోటీ చేసి ఓడిన చీపురు
- మెహబూబా ముఫ్తీ కూతురు ఓటమి
- సంబురాల్లో కాంగ్రెస్, బీజేపీ శ్రేణులు

పెన్ పవర్ డెస్క్:రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్, బీజేపీ చెరో చోట అధికారం చేజిక్కించుకుంది. హర్యానా ఎన్నికల ఫలితాలు టీ 20 మ్యాచ్ను తలపించాయి. ఉదయం పోస్టల్ బ్యాలెట్ లో ముందున్నకాంగ్రెస్ పార్టీ, ఈవీఎం ఓట్ల లెక్కింపులో వెను కబడింది. ఇక్కడ

వివరాలు 2లో..

## జగన్ పై అలాంటి సినిమా తీయండి

### రామ్ గోపాల్ వర్మకు భానుప్రకాశ్ రెడ్డి సూచన



- జగన్ స్టిక్కర్ సీఎంగా మిగిలిపోయారన్న భానుప్రకాశ్
- ఓటమి తర్వాత జగన్ మతిస్థిమితం కోల్పోయినట్టున్నారని ఎద్దేవా
- చంద్రబాబు గాల్లో తిరిగే ముఖ్యమంత్రి కాదని వ్యాఖ్య

వివరాలు 2లో..


పెన్ పవర్ డెస్క్:ఐదేళ్ల పాలనలో జగన్ స్టిక్కర్ సీఎంగా మిగిలిపోయారని ఏపీ బీజేపీ నేత భానుప్రకాశ్ రెడ్డి ఎద్దేవా చేశారు. అక్రమా లు ఎలా చేయాలి... అవినీతి డబ్బు ఎలా సంపాదించాలి అనే విషయంలో దేశానికే రోల్ మోడల్ గా జగన్ నిలుస్తారని అన్నారు. ఆంధ్రప్రదేశ్ ను

## రెండు రాష్ట్రాల ఎన్నికల ఫలితాలపై ప్రధాని మోదీ స్పందన

- ముగిసిన హర్యానా, జమ్మూ కశ్మీర్ ఎన్నికల ఓట్ల లెక్కింపు
- హర్యానాలో బీజేపీ... జమ్మూ కశ్మీర్ లో ఎన్సీ-కాంగ్రెస్ కూటమి విజయం
- బీజేపీ శ్రేణులను అభినందించిన మోదీ

పెన్ పవర్ డెస్క్:హర్యానా, జమ్మూ కశ్మీర్ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు వెలువడిన అనంతరం ప్రధాని నరేంద్ర మోదీ సోషల్ మీడియా వేదికగా స్పందించారు.

వివరాలు 2లో..



## ఈడీ ఎదుట విచారణకు హాజరైన అజారుద్దీన్

- హైదరాబాద్‌లోని ఈడీ కార్యాలయంలో విచారణకు హాజరైన అజారుద్దీన్
- తనపై వచ్చిన ఆరోపణల్లో నిజం లేదన్న అజార్
- రూ.20 కోట్ల మేర అవకతవకలు జరిగినట్లు ఆరోపణలు



పెన్ పవర్ డెస్క్:మాజీ ఎంపీ, హైదరా బాద్ క్రికెట్ అసోసి యేషన్ మాజీ అధ్యక్షుడు అజారుద్దీన్ మంగళవారం ఈడీ విచారణకు హాజరయ్యారు. హెచ్‌సీఏలో అవకతవకలకు సంబంధించి ఆయనకు ఈడీ ఇటీవల నోటీసులు జారీ చేసింది. దీంతో ఈరోజు ఉదయం హైదరాబాద్‌లోని ఈడీ కార్యాలయంలో ఆయన విచారణకు హాజరయ్యారు. విచారణ అనంతరం అజారుద్దీన్ మాట్లాడుతూ... తనపై వచ్చిన ఆరోపణల్లో నిజం లేదన్నారు. హైదరాబాద్‌లోని ఉప్పల్ స్టేడియానికి సంబంధించి జనరేటర్లు, అగ్నిమాపక వాహనాలు, ఇతర సామాగ్రి కొనుగోళ్లకు సంబంధించి రూ.20 కోట్ల మేర అవకతవకలు జరిగినట్లు ఆరోపణలు ఉన్నాయి.

# పబ్లిక్ ఫర్ సోషల్ జస్టిస్ తెలంగాణ ఈసీ మెంబర్ గా వార రాజశేఖర్






**హైదరాబాద్ పెన్ పవర్ అక్టోబర్ 08:** పబ్లిక్ ఫర్ సోషల్ జస్టిస్ తెలంగాణ రాష్ట్ర ఈసీ మెంబర్ గా దళిత వాయిస్ తెలుగు దినపత్రిక ఎడిటర్ అండ్ చైర్మన్ వార రాజశేఖర్ ను నియమిస్తూ ఆ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు డి. మాధవరావు మంగళవారం నాడు ఉత్తర్వులు జారీ చేశారు. సమాజానికి, పాత్రికేయ వృత్తికి, నిరుపేదలకు వార రాజశేఖర్ తన స్వచ్ఛంద సంస్థ ద్వారా చేస్తున్న సేవలకు గుర్తింపుగా ఈసీ మెంబర్ గా నియమిస్తున్నట్లు తెలిపారు. అనంతరం వార రాజశేఖర్ మాట్లాడుతూ పబ్లిక్ ఫర్ సోషల్ జస్టిస్ సంస్థ తనను ఈసీ మెంబర్ గా నియమించడం పట్ల సంతోషంగా ఉందన్నారు. సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు మాధవరావుకు ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలిపారు. సంస్థ ఆశయాలు, లక్ష్యాలకు అనుగుణంగా నడుచుకుంటానని, సంస్థ అభివృద్ధి తన వంతు కృషి చేస్తానని పేర్కొన్నారు.

# మద్యం దుకాణాల కోసం లేని స్పందన




**బ్యూరో రిపోర్ట్ పెన్‌పవర్ విజయవాడ, అక్టోబరు 8:** ఆంధ్రప్రదేశ్ లో ప్రభుత్వం కొత్త లిక్కర్ పాలసీ తీసుకు వచ్చింది. వైఎస్ జగన్ సీఎంగా ఉన్నప్పుడు అంతా జే బ్రాండ్లను దింపి ప్రజల ఆరోగ్యాలను నాశనం చేశారని.. ప్రభుత్వం గుప్పిట్లోనే అన్ని పెట్టుకుని భారీ అవినీతికి పాల్పడ్డారని ఆరోపిస్తూ వచ్చారు. దానికి తగ్గట్లుగానే టీడీపీ ప్రభుత్వం ఏర్పడితే మద్యం విధానాన్ని మార్చేస్తామని ప్రకటించారు. ఆ ప్రకారం కొత్త పాలసీని ప్రభుత్వం ప్రకటించింది. ఇందులో భాగంగా దుకాణాలను ప్రైవేటు వ్యక్తులకు రెండేళ్ల పాటు కేటాయించేందుకు అప్లికేషన్లు ఆహ్వానించారు. అయితే ఈ దుకాణాల కోసం పెద్దగా డిమాండ్ ఉండటం లేదు. మద్యం దుకాణాలకు దరఖాస్తు చేయాలంటే రెండు లక్షల రుపాయలు పెట్టి అప్లికేషన్ కొనాలి. అది నాన్ రిఫండబుల్ .అంటే లాటరీలో మద్యం దుకాణం వచ్చినా రాకపోయినా ఆ మొత్తం ప్రభుత్వానికే చెందుతుంది. తెలంగాణలో ఎన్నికలకు ముందు అక్కడి ప్రభుత్వం ఇలాగే దుకాణాల కోసం అప్లికేషన్లు ఆహ్వానిస్తే రెండు వేల కోట్లకుపైగా వచ్చాయి. ఏపీలోనూ అలాగే వస్తాయని అనుకున్నారు. కానీ చివరి తేదీ సమీపస్తున్నా పెద్దగా స్ందన కనిపించడం లేదు. ఇప్పటి వరకూ అప్లికేషన్ల ఫీజుగా రెండు వందల కోట్ల వరకే వచ్చినట్లుగా తెలుస్తోంది. ఓ ఏరియాలో మద్యం దుకాణం కోసం మూడు అప్లికేషన్లు వస్తే మూడింటిలోనూ లాటరీ తీసి ఒకరికి ఇస్తారు. ఇక్కడే వ్యాపారులు అతి తెలివి చూపిస్తున్నారని.. అప్లికేషన్లు తమ ఏరియాలో ఎవరు కొనుగోలు చేస్తారో వారికి ముందుగానే ఆఫర్లు ఇస్తున్నారని చెబుతున్నారు. ఓ ముగ్గురు మాత్రం.. తమలో ఎవరికి వచ్చినా సరే ముగ్గురు పార్టనర్లుగా ఉండి మద్యం దుకాణం నడిపించుకోవచ్చన్న ఒప్పంతో రింగ్ అయి ఆ ముగ్గురే దరఖాస్తులు పెడుతున్నారు. ఇతరులు మాత్రం మధ్యలోనే వెనక్కి వెళ్లిపోతున్నారు. ఈ వ్యాపారుల్లో టీడీపీ నేతలు, వారి అనుచరులు ఎక్కువగా ఉన్నారన్న ఆరోపణలు వస్తున్నాయి. మద్యం దుకాణం వస్తే.. భారీగా ఆదాయం వస్తుంది కాబట్టి.. చాలా కాలం తర్వాత అధికారంలోకి వచ్చిన టీడీపీ నేతలు వాటిని దక్కించుకునేందుకు అధికార దుర్వినియోగం చేస్తున్నారన్న ఆరోపణలు వస్తున్నాయి. మద్యం దుకాణాలకు అప్లికేషన్లు తక్కువగా వస్తుండటంతో తెర వెనుక ఏం జిరగిందన్నదనిపై ప్రభుత్వ పెద్దలు ఆరా తీస్తున్నారు. అప్లికేషన్ పెట్టుకోవాలని అనుకంటున్న వారిని ఎవరైనా అడ్డుకున్నట్లుగా తేలితే కఠఇన చర్యలు తీసుకుంటామని సంకేతాలు పంపుతున్నారు. అలాగే ఎవరూ రింగ్ కావొద్దని ప్రభుత్వానికి చెడ్డపేరు తేవొద్దని నేరుగానే చెబుతున్నారు. అయితే చాలా మంది ఎమ్మెల్యేలు ఈ దందాకు దూరంగా ఉన్నప్పటికీ.. కొంత మంది మాత్రం.. ఇదే అవకాశం అనుకని.. రింగ్ అయ్యేలా వ్యాపారుల్న ?సిద్ధం చేస్తున్నరని చెబుతున్నారు. అప్లికేషన్ల గడువు ముగిసేలోగా ప్రభుత్వం అనుకున్న విధంగా స్పందన రాకపోతే గడువు పొడిగించే అవకాశం ఉంది.

ప్రతి జిల్లాలో ఎమ్మెల్యేలు కలుగ చేసుకున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. శ్రీకాకుళం జిల్లాలో అయితే ఒడిస్సా సరిహద్దు నియోజకవర్గాల్లో షాపులకు ఎటువంటి దరఖాస్తులు వేయవద్దని ఓ కీలక నేత ఆదేశాలు ఇస్తున్నట్లు తెలుస్తోంది. ఒడిస్సా కు చెందిన ఓ ఎమ్మెల్యే తండ్రికి షాపులన్నీ వదిలేయాలని సదరు ప్రజాప్రతినిధి ఆదేశాలిస్తున్నట్లు సమాచారం. అదే జిల్లాల్లో రెండు నియోజకవర్గాల ముఖ్య ప్రజా ప్రతినిధులు ఇటీవల విశాఖలో మద్యం వ్యాపారులతో సమావేశం అయ్యారు. తమ నియోజకవర్గంలో దరఖాస్తులు చేసుకోవద్దని స్పష్టమైన ఆదేశాలు ఇచ్చినట్లు తెలుస్తోంది. పల్నాడు గుంటూరు, కృష్ణాజిల్లాలో అయితే ముఖ్య నేతలు రంగంలోకి దిగినట్లు ప్రచారం జరుగుతోంది. దీంతో అధికార పార్టీ నేతలకు భయపడి వ్యాపారులు ఎవరు ముందుకు రావడం లేదు.

**ప్రభుత్వ ఆదేశాలు భే ఖాతరు :**

మద్యం పాలసీలో ఎటువంటి అవకతవకలు జరగవని ప్రభుత్వం చెబుతోంది. మద్యం షాపుల కేటాయింపులో తల దూర్చవద్దు కూడా ఎమ్మెల్యేలకు స్పష్టంగా ఆదేశించినట్లు తెలుస్తోంది. అయినా సరే ఎక్కడికక్కడే ఎమ్మెల్యేలు ఇందులో తలదూర్చుతున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం రాష్ట్రంలోని ఓ 961 షాపులకు కనీసం ఒక్క దరఖాస్తు కూడా రాకపోవడం విశేషం. తిరుపతి జిల్లాలో అయితే 133 షాపులకు సంబంధించి దరఖాస్తులకు భూమి రాలేదు. నెల్లూరు జిల్లాలో 84, కాకినాడ జిల్లాలో 58, ప్రకాశం జిల్లాలో 60, శ్రీ సత్య సాయి జిల్లాలో 60, విశాఖ జిల్లాలో 60 దుకాణాలకు ఒక్క దరఖాస్తు కూడా రానట్లు తెలుస్తోంది. 3396 షాపులకు గాను.. ఇప్పటివరకు వచ్చిన దరఖాస్తులు 8274 మాత్రమే. అయితే విజయనగరంలో మాత్రం మద్యం దుకాణాలకు భారీ ఎత్తున దరఖాస్తులు రావడం విశేషం. అయితే మిగిలింది మూడు రోజులు మాత్రమే కావడంతో భారీ ఎత్తున దరఖాస్తులు దాఖలయ్యే అవకాశం ఉందని అధికార వర్గాలు భావిస్తున్నాయి. ఇప్పటివరకు వచ్చిన 8274 దరఖాస్తుల ద్వారా 165 కోట్ల రూపాయల ఆదాయం సమకూరింది. అయితే ఈపాటికే 30 వేల దరఖాస్తులు వస్తాయని అధికారులు అంచనా వేశారు. కానీ ఆ అంచనాలు తలకిందులు అయ్యాయి. కనీస స్థాయిలో కూడా దరఖాస్తులు రాకపోవడం విశేషం.

# ట్రెండింగ్ లో మాధురి వంటలు




**బ్యూరో రిపోర్ట్ పెన్‌పవర్ శ్రీకాకుళం, అక్టోబరు 8:** ఆమె వయసు 33.. ఆయన వయసు ఫిఫ్టీ ప్లస్.. అయినా ప్రేమకు వయసేంటని ఇద్దరు నిరూపించారు. కుటుంబ వ్యవహారం రోడ్డున పడినా సరే.. తమ ప్రేమకు లేరు ఎవ్వరు అడ్డు అన్నట్టు వ్యవహారం సాగుతోంది. ఇంతకీ ఎవరి గురించి ఇదంతా అనుకుంటున్నారా.. వైసీపీ ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీను ప్రేయసి దివ్వెల మాధురి ప్రేమ వ్యవహారం గురించే.వైసీపీ ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ మొదటి భార్య వాణిని కాదని మరో మహిళ దివ్వెల మాధురితో సహజీవనం చేస్తున్న సంగతి తెలిసిందే.. ఈ వ్యవహారం ఇప్పు గత కొద్దిరోజులుగా ఏపీ పాలిటిక్స్ హాట్ టాపిక్‌గా మారింది. మొన్నటి కుటుంబ వ్యవహారం రోడ్డున పడింది. అయినా కూడా మాధురి ఎక్కడ తగ్గడం లేదు. ఇన్నాళు ప్రైవేటుగా నడిపించిన వ్యవహారం ఇప్పుడు పబ్లిక్ లోకి తీసుకొస్తోంది మాధురి. దువ్వాడ శ్రీనుతో ప్రేమ వ్యవహారాన్ని బహిరంగానే ప్రస్తావిస్తోంది.తాజాగా తన సొంత యూట్యూబ్ చానల్‌లో దువ్వాడ శ్రీను కోసం ఇష్టమైన పప్పుచారు అని ఓ వీడియోను రిలీజ్ చేసింది. సోషల్ మీడియాలో తెగ ట్రెండ్ అవుతోంది ఈ వీడియో. మొన్నటి కుటుంబ వ్యవహారం రోడ్డున పడింది. అయినా కూడా మాధురి ఎక్కడ తగ్గడం లేదు. ఇన్నాళ్లు ప్రైవేటుగా నడిపించిన వ్యవహారం ఇప్పుడు పబ్లిక్ లోకి తీసుకొస్తోంది మాధురి. దువ్వాడ శ్రీనుతో ప్రేమ వ్యవహారాన్ని బహిరంగానే ప్రస్తావిస్తోంది. తాజాగా తన సొంత యూట్యూబ్ చానల్ లో దువ్వాడ శ్రీను కోసం ఇష్టమైన పప్పుచారు అని ఓ వీడియోను రిలీజ్ చేసింది. సోషల్ మీడియాలో తెగ ట్రెండ్ అవుతోంది ఈ వీడియో.ఇటీవల ఆమె సోషల్ మీడియాలో దువ్వాడ శ్రీనివాస్ ను ఉద్దేశిస్తూ పోస్టులు పెడుతున్నారు. ఆ మొన్న. ఇష్టంగా అనుకున్నాను. కానీ, వ్యసనంగా మారిపోయావు.. అంటూ రీల్ పోస్ట్ చేసింది. ప్రస్తుతం ఆమె పోస్టులు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. దువ్వాడ శ్రీనివాస్ ను ఉద్దేశించే ఆమె ఇలాంటి పోస్టులు చేశారన్న చర్చ జరుగుతుంది. మొత్తానికి సోషల్ మీడియాలో దివ్వెల మాధురి పెట్టిన పోస్టులు హీటెక్కిస్తున్నాయి.

**తిరుమలలో దువ్వాడ, మాధురి**

తెలుగు రాష్ట్రాల్లో ఎమ్మెల్సీ దువ్వాడ కుటుంబ వివాదం ఒక రేంజ్ లో రచ్చ చేసింది. ఒక సీరియల్ ఎపిసోడ్ లా మారింది. తెలుగు మీడియాకు అదే ప్రధాన వనరుగా మారిపోయింది. విజయవాడ వరదలు సంభవించిన వరకు అదే ప్రధాన వార్తగా నిలిచింది. తన భర్త వేరే మహిళతో సన్నిహితంగా ఉంటున్నారని ఆరోపిస్తూ దువ్వాడ శ్రీనివాస్ భార్య వాణి తన ఇద్దరు పిల్లలతో కలిసి.. దువ్వాడ నూతన గృహంలోకి వెళ్లేందుకు ప్రయత్నించారు.అక్కడ నుంచి రచ్చ ప్రారంభమైంది. మధ్యలో దువ్వాడ శ్రీనివాస్ సన్నిహితురాలు మాధురి ఎంట్రీ ఇచ్చారు. దువ్వాడతో తనకు ఉన్న సంబంధాలపై రకరకాలుగా మాట్లాడారు. ఎన్నికల ముందు నుంచి దువ్వాడతో సన్నిహిత సంబంధాలు కొనసాగిస్తున్నట్లు చెప్పుకొచ్చారు. తొలుత దువ్వాడ వాణి వైఖరితోతాను ఇబ్బంది పడ్డానని.. నడి వీధిలోకి వచ్చానని చెప్పుకొచ్చారు మాధురి.తరువాత దువ్వాడ శ్రీనివాస్ కు అప్పు ఇచ్చానని.. అప్పులో భాగంగా ఆ ఇంటిని స్వాధీనం చేసుకుంటున్నానని చెప్పుకొచ్చారు. దీంతో వివాదం మరింత పెరిగింది. చివరకు దువ్వాడ శ్రీనివాస్ ఆ రెండు కోట్ల అప్పుకు బదులు ఇంటిని మాధురి పేరుతో రాశారు. దీంతో వివాదానికి ఫుల్ స్టాప్ పడింది. అదే ఇంట్లో ప్రస్తుతం దువ్వాడ శ్రీనివాస్ తో పాటు మాధురి ఉంటున్నారు. ఇద్దరూ సహజీవనం చేస్తున్నట్లు వార్తలు వస్తున్నాయి. సరిగ్గా ఇదే సమయంలో దువ్వాడ శ్రీనివాస్, మాధురీలు తిరుమలలో ప్రత్యక్షం కావడం విశేషం.ప్రస్తుతం తిరుమలలో బ్రహ్మోత్సవాలు జరుగుతున్నాయి. లక్షలాదిమంది భక్తులు తరలివస్తున్నారు.సరిగ్గా ఇటువంటి క్రమంలోనే దువ్వాడ శ్రీనివాస్,మాధురి తిరుమలలో కనిపించారు.అటు మీడియా సైతం వారికి ఎనలేని ప్రాధాన్యం ఇచ్చింది.దువ్వాడ శ్రీనివాస్ వెంట అనుచరులు,కొంతమంది వైసీపీ నేతలు సైతం ఉన్నారు.అయితే దాదాపు భార్య మాదిరిగానే ఆమె తిరుమలలో శ్రీనివాస్ వెంట ఉండడం కనిపించింది.ఇటీవలే దువ్వాడ శ్రీనివాస్ హీరోగా వాలంటీర్ అనే సినిమాను రూపొందించారు మాధురి.దానిని యూట్యూబ్ ఛానల్ ద్వారా విడుదల చేశారు. మధ్యలో స్కూటీపై ఆ జంట కనువిందు చేస్తూరూపొందించిన రీల్స్ సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.ప్రస్తుతంవారిద్దరూ కొత్త ఇంట్లో ఏకాంతంగా గడుపుతున్నట్లు వార్తలు వస్తున్నాయి.దానిని నిజం చేసేలాఆ ఇద్దరు సన్నిహితులు రీల్స్ చేస్తూ కనిపించడం విశేషం. ఇప్పుడు ఏకంగా తిరుమల శ్రీవారి సన్నిధిలో సైతం ప్రత్యేక పూజలు జరపడం ప్రాధాన్యత సంతరించుకుంది. దువ్వాడ వాణి విడాకులు ఇస్తే తాము పెళ్లి చేసుకుంటామని ఇది వరకే మాధురి ప్రకటించిన సంగతి తెలిసిందే. అయితే వీరి బంధం పై రకరకాల కామెంట్స్ వినిపిస్తున్నాయి.

# షర్మిళ రివర్స్ బాణం





**బ్యూరో రిపోర్ట్ పెన్‌పవర్ విజయవాడ, అక్టోబరు 8:** : ఏపీ రాజకీయాల్లో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలిగా షర్మిళ స్పీడ్ పెంచారా.. ఒక వైపు కూటమికి, మరోవైపు వైసీపీకి తన కామెంట్స్ తో షాకిస్తూ.. రాజకీయంగా బలోపేతం కానున్నారా.. పక్కా వ్యూహంతో ఏపీలో కాంగ్రెస్ ను బలమైన పార్టీగా నిలపాలన్న తన లక్ష్యం వైపు షర్మిళ సాగుతున్నట్లు ఏపీ కాంగ్రెస్ ముఖచిత్రం కనిపిస్తోంది.మొన్నటి వరకు తన అన్న మాజీ సీఎం జగన్ లక్ష్యంగా.. విమర్శల వర్షం కురిపించిన షర్మిళ.. తన గురి కూటమి వైపుకు తిప్పినట్లు ఉందని తాజాగా ఆమె విమర్శలను గమనిస్తున్న రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. సనాతన ధర్మ పరిరక్షణ కొరకు తాను ముందుంటానంటూ కామెంట్ చేసిన డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ను ఉద్దేశించి షర్మిళ ఘాటుగానే స్పందించారు.అధికారం లేని సమయంలో ఒక వేషబాష, అధికారం వచ్చాక మరో రకం వేషబాష కరెక్ట్ కాదంటూ షర్మిళ అన్నారు. అంతేకాకుండా ఒకే మతానికి మీరు మద్దతిస్తే.. మిగిలిన మతాలు ఏమి కావాలని ప్రశ్నలు సంధించారు. ఇప్పుడు మాత్రం ఏకంగా సీఎం చంద్రబాబుకు విశాఖ స్టీల్ ప్లాంట్ కు సంబంధించి షర్మిళ కౌంటర్ గట్టిగానే ఇచ్చారన్నది టాక్.ఆ లేఖను ఇప్పుడు షర్మిళ తన ట్విట్టర్ ఖాతాలో పోస్ట్ చేసి మరీ.. మీరు ఢిల్లీ వెళుతున్నారు.. కేంద్ర పెద్దలను విశాఖ ప్రైవేటీకరణ పై నిలదీయండి. లేకుంటే మద్దతు ఉపసంహరణ అంటూ డిమాండ్ పెట్టండి. ఆంధ్రుల హక్కు ముఖ్యమా? లేక బీజేపీతో పొట్టు ముఖ్యమా అంటూ ప్రశ్నించారు. అంతటితో ఆగక విశాఖ ఉక్కు ముఖ్యమా ? లేదా ఎన్డిఏ లో పదవులు ముఖ్యమా ? మాట మీద నిలబడే సిఎం అవుతారా ? లేక మోసగాడు గా ముద్ర వేసుకుంటారా ? తేల్చుకోండని ట్వీట్ చేశారు.కార్మికులకు విజయదశమి కానుకగా విశాఖ స్టీల్ ప్లాంట్ ను రాంఎఒ లో విలీనం చేస్తున్నట్లు, 14 వేల మంది కాంట్రాక్టు కార్మికులను క్రమబద్ధీకరిస్తున్నట్లు, భూములు కోల్పోయిన 8 వేల మందికి ఉద్యోగాలు కల్పిస్తున్నట్లు, 23 వేల ఎకరాల్లో ఒక్క ఎకరా కూడా అమ్మేది లేనట్లు, అధికారిక ప్రకటన చేయించాలని, లేకుంటే ఎన్డిఏ కూటమి నుంచి వైదొలగాలని సీఎం చంద్రబాబుకు కాంగ్రెస్ పార్టీ పక్షాన డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు.మరి షర్మిళ చేసిన ఈ ట్వీట్ కి టీడీపీ నుండి ఎటువంటి సమాధానం వస్తుందో కానీ.. ఇటీవల షర్మిళ తనదైన శైలిలో ఛాన్స్ దొరికినప్పుడల్లా కూటమి, వైసీపీ లక్ష్యంగా మాటల తూటాలు పేలుస్తున్నారు.

# హనీమూన్ పిరియడ్ లోనే తొందరపాటా...



**స్టాఫ్ రిపోర్టర్ పెన్‌పవర్ విజయవాడ, అక్టోబరు 8:** వైసీపీ అధ్యక్షుడు జగన్మోహన్ రెడ్డి సార్వత్రిక ఎన్నికల యుద్ధంలో ఘోర పరాజయం తర్వాత మరో యుద్ధానికి సిద్ధం కావాలంటూ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. మళ్లీ శాసనసభ ఎన్నికలకు నాలుగున్నరేళ్ల సమయం ఉంది. స్థానిక సంస్థల ఎన్నికలకు సైతం దాదాపు మరో ఏడాది సమయం ఉంది. ప్రస్తుతం ఎన్నికల సమయం కాకపోయినా ప్రభుత్వంపై యుద్ధానికి సిద్ధం కావాలని పిలుపునివ్వడం వెనుక జగన్ వ్యూహం ఏంటనేది ఆసక్తి రేపుతోంది. లడ్డూ వివాదంతో విలవిల్లాడుతున్న ఆయన డైవర్షన్ పాలిటిక్స్ మొదలు పెట్టారా? యుద్ధానికి సిద్ధం అవ్వాలని వైసీపీ శ్రేణులకు జగన్ పిలుపునిచ్చారు. వైసీపీ అనుబంధ సంఘాల నాయకుల సమావేశంలో మాట్లాడిన మాజీ ముఖ్యమంత్రి కొత్త ప్రభుత్వం ఏర్పడి ఆరు నెలలు పూర్తికాక ముందే యుద్ధం చేస్తానంటున్నారు. ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, ప్రజల విశ్వాసం కూడా పొయిందని అంటున్నారు. నిజానికి ఏదైనా ఏర్పడిన తర్వాత ఆ ప్రభుత్వానికి కనీసం సంవత్సరం అయిన టైమ్ ఇవ్వాల్సి ఉంటుంది. ఆ తర్వతా ప్రభుత్వం ప్రజల సరిగ్గా పట్టించుకోకపోతే ప్రశ్నిచాల్సిన బాధ్యత విపక్షాలపై ఉంటుంది.అయితే వైసీపీ అధ్యక్షుడు ఆరు నెలలు కాకమందే యుద్ధం అంటుండటం వెనుక మతలబు ఏంటనే చర్చ సాగుతోంది.? వైసీపీ సీనియర్లు ఒక్కొక్కరు వైసీపీకి గుడ్‌బై చెబుతున్నారు. వలసలను నివారించడంలో జగన్ విఫలమయ్యారనే చర్చ జరుగుతోంది. ఈ క్రమంలో కార్యకర్తల్లో ఉత్సాహం నింపేందుకు.. వారిని యాక్టివ్ చేసేందుకు జగన్ తన వంతు ప్రయత్నాలు ప్రారంభించారు. లడ్డూ వివాదంతో జగన్‌పై ప్రజల్లో వ్యతిరేకత పెరిగింది. దీని నుంచి బయటకు వచ్చేందుకు, ప్రజల దృష్టిని మరల్చేందుకు విశ్వ ప్రయత్నాలు చేస్తున్నారు.మరోవైపు ఇంకో ఏడాదిలో స్థానిక సంస్థల ఎన్నికలు రానున్నాయి. ఈ ఎన్నికలకు కేడర్‌ను సిద్ధం చేసేందుకు జగన్ ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో విమర్శలు చేస్తున్నారన్న అభిప్రాయం వ్యక్తమవుతుంది. వరదల సమయంలో ప్రభుత్వం వ్యవహారించిన తీరును, సహాయక చర్యలను రాష్ట్రం మొత్తం ప్రశంసిస్తే జగన్ మాత్రం ఇప్పటికీ విమర్శిస్తూనే ఉన్నారు.ఆరునెలలు కాకుండానే ప్రభుత్వం తీవ్ర ఆరోపణలు చేస్తూ.. వైఎస్ జగన్ తొందరపడుతున్నారేమే అనే విమర్శలు వినిపిస్తున్నాయి. ప్రభుత్వం పనితీరుపై ప్రజలు తీర్పునిచ్చేది ఎన్నికల సమయంలోనే. వచ్చే ఏడాది స్థానిక సంస్థల ఎన్నికలు జరగనున్నాయి. ప్రభుత్వ పాలన నచ్చకపోతే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు తగిన తీర్పునిస్తారు. కనీసం అప్పటివరకైనా జగన్ ఓపికపట్టి ఉంటే బాగుంటుందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.ఇప్పటినుంచే ఆరోపణలు చేయడం ద్వారా.. ఆరు నెలల్లో ప్రజల్లో ప్రభుత్వంపై వ్యతిరేకత వచ్చే అవకాశం ఉండదని.. విపక్షాలు రాజకీయ ప్రయోజనాల కోసం తప్పుడు ప్రచారం చేస్తుందనే అభిప్రాయం ప్రజల్లో కలిగే అవకాశం ఉందనే చర్చ జరుగుతోంది. ఆ క్రమంలో రానున్న రోజుల్లో జగన్ యాక్షన్ ప్లాన్ ఎలా ఉంటుందనేది చూడాలి.

# పీక్స్ కు చేరిన ఫర్నిచర్ పంచాయితీ



**స్టాఫ్ రిపోర్టర్ పెన్‌పవర్ గుంటూరు, అక్టోబరు 8:** ఏపీలో ఫర్నీచర్ పంచాయితీ పీక్స్ కి చేరింది. అసలేంటి.. కుర్చీలు, బల్లల పంచాయితీ? వైసీపీ వాదన ఏంటి? టీడీపీ అటాక్ లో లాజిక్ ఉందా?కూటమి సర్కార్ ఫర్నీచర్ పంచాయితీతో మాజీ సీఎం జగన్ ను కార్నర్ చేస్తోంది. కొత్త ప్రభుత్వం ఏర్పడి నాలుగు నెలలు కావొస్తున్నా.. ఏపీలో అధికార, ప్రతిపక్షం మధ్య ఫర్నీచర్ ఫైట్ కొలిక్కి రావడం లేదు. ఫర్నీచర్ వ్యవహారమే టార్గెట్ గా టీడీపీ ట్వీట్లు చేయడం, దానికి వైసీపీ కౌంటర్ ఇవ్వడం కాక రేపుతోంది.మాజీ సీఎం జగన్ క్యాంప్ ఆఫీస్ లోని ఫర్నీచర్ అంశం రచ్చకు దారితీసింది. జగన్ క్యాంప్ ఆఫీసులోని ఫర్నీచర్ టార్గెట్ గా టీడీపీ చేసిన ట్వీట్లు కాక రేపుతున్నాయి. లక్షల కోట్ల ప్రజాధనాన్ని కొల్లగొట్టినా జగన్ కి ప్రజల సొమ్ము మీద మోజు తీరలేదు అంటూ అటాక్ స్టార్ట్ చేసింది టీడీపీ. అధికారంలో ఉన్నప్పుడు తాడేపల్లి క్యాంప్ ఆఫీసును సెక్రటేరియట్ ఫర్నీచర్ తో నింపేశారని, పదవి పోయిన తర్వాత కూడా ఫర్నీచర్ ను ప్రభుత్వానికి తిరిగి ఇవ్వకుండా వాడుకుంటున్నారని విమర్శిస్తోంది.జగన్ ఇంటికి అల్యూమినియం విండోస్, డోర్లు, ఫ్యాన్లు, లైట్లు, కరెంట్ సామాన్లకు రూ.73 లక్షలు ఖర్చు చేశారని.. ఇంటి రెయిన్ ప్రూఫ్ పీవీసీ పగోడాస్, మొబైల్ టాయ్ లెట్స్ కి రూ.22.50 లక్షలు వాడారని అప్పటి జీవో కాపీలను బయటపెట్టింది టీడీపీ. ఇలా జగన్ ఇంటికి కోట్ల రూపాయల ప్రజాధనం వాడారని, ప్రభుత్వం మారిన తర్వాత తిరిగి ఇచ్చేయాలి కదా అని ప్రశ్నించింది టీడీపీ. అంతేకాదు త్వరలో అన్నీ బయటకు వస్తాయంటూ మరింత హీట్ పెంచింది టీడీపీ.

# ఐదేళ్ల తర్వాత అంతర్జాతీయ క్రికెట్‌లోకి.. ఫీల్డింగ్‌లో సౌతాఫ్రికా కోచ్ విన్యాసాలు



**హైదరాబాద్ పెన్ పవర్:** అంతర్జాతీయ క్రికెట్ లో కొత్త సంఘటన ఒకటి ఆశ్చర్యానికి గురి చేస్తుంది. సౌతాఫ్రికా బ్యాటింగ్ కోచ్ జెపి డుమిని అంతర్జాతీయ క్రికెట్ లో తన ఫీల్డింగ్ తో మెప్పించాడు. ఒక కోచ్ ఫీల్డింగ్ చేయడం ఆశ్చర్యంగా అనిపించినా.. దానికి కారణం లేకపోలేదు. ఐర్లాండ్ తో మూడో వన్డే మ్యాచ్ సందర్భంగా దక్షిణాఫ్రికా ఫీల్డర్లు అందుబాటులో లేరు. అబుదాబిలో విపరీతమైన అలసట కారణంగా కొంతమంది ఫీల్డర్లు మైదానం వీడాల్సి వచ్చింది. ఐర్లాండ్ ఇన్నింగ్స్ చివరి ఓవర్ కు ముందు దక్షిణాఫ్రికాలో ఒక ఆటగాడు తక్కువయ్యాడు. దీంతో బ్యాటింగ్ కోచ్ జెపి డుమిని సబ్‌స్టిట్యూట్ ఫీల్డర్‌గా మైదానంలో అడుగుపెట్టాడు. ఇదంతా ఒక ఎత్తయితే డుమిని ఫీల్డింగ్ లో అదరగొట్టాడు. షార్ట్ థర్డ్ మ్యాన్‌లో అతడు డైవ్ చేసిన ఫీల్డింగ్ కు నెటిజన్స్ ఫిదా అవుతున్నారు. డుమిని ఫీల్డింగ్ చేసిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఐదేళ్ల తర్వాత అతని ఫీల్డింగ్ విన్యాసాలు ఔరా అనిపించేలా ఉన్నాయి. 2008 నుంచి 2018 వరకు దక్షిణాఫ్రికా జట్టు తరపున ఆడాడు. ఈ మ్యాచ్ విషయానికి వస్తే.. మొదట బ్యాటింగ్ చేసిన ఐర్లాండ్ నిర్ణీత 50 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 284 పరుగుల భారీ స్కోర్ చేసింది. కెప్టెన్ స్టిర్లింగ్ 88 పరుగులు చేసి టాప్ స్కోరర్ గా నిలిచాడు. అతను తొలి వికెట్ కు బాల్ బిర్నీ (45) తో కలిసి 101 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పాడు. మిడిల్ ఆర్డర్ లో హ్యారీ టెక్టార్ 60 పరుగులు చేసి రాణించాడు. చివర్లో దక్షిణాఫ్రికా బౌలర్లు విజృంభించడంతో లోయర్ ఆర్డర్ సింగిల్ డిజిట్ కే పరిమితమయ్యారు. లిజార్డ్ విలియమ్స్ 4 వికెట్లు పడగొట్టాడు. బార్ట్ మాన్,పెహ్లుక్వాయో తలో రెండు వికెట్లు తీశారు. 285 పరుగుల లక్ష్య ఛేదనలో దక్షిణాఫ్రికా 215 పరుగులకు ఆలౌట్టయింది. ఐర్లాండ్ బౌలర్లు సమిష్టిగా రాణించడంతో సఫారీలు ఏ దశలోనూ లక్ష్యం దిశగా వెళ్ళలేదు. 91 పరుగులు చేసి జేసన్ స్మిత్ ఒంటరి పోరాటం చేసినా ఫలితం లేకుండా పోయింది. ఈ మ్యాచ్ ఓడిపోయినా దక్షిణాఫ్రికా 2-1 తేడాతో సిరీస్ గెలుచుకుంది. పాల్ స్టిర్లింగ్ కు ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్.. లిజార్డ్ విలియమ్స్ కు ప్లేయర్ ఆఫ్ ది సిరీస్ అవార్డులు లభించాయి.

# ఫుట్ బాల్ కిక్‌తో రనౌట్..ఇంగ్లాండ్ ఆల్ రౌండర్ స్కిల్‌కు ఫిదా కావాల్సిందే





**హైదరాబాద్ పెన్ పవర్:** విమెన్స్ టీ20 వరల్డ్ కప్‌లో రనౌట్ ఒకటి ఆశ్చర్యానికి గురి చేస్తుంది. షార్జా వేదికగా సోమవారం (అక్టోబర్ 7) జరిగిన ఇంగ్లాండ్, సౌతాఫ్రికా గ్రూప్%-%బి మ్యాచ్‌లో ఈ సంఘటన నమోదయింది. ఆల్ రౌండర్ సివర్ బ్రంట్ తన అద్భుతమైన స్కిల్ చేసిన రనౌట్ సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతుంది. ధక్షిణాఫ్రికా ఇన్నింగ్స్ చివరి ఓవర్లో సివర్ బ్రంట్ వేసిన బంతిని డ్రాక్సన్ బలంగా కొట్టింది. వేగంగా వెళ్తున్న బంతిని బౌలర్ తన పాదాలతో ట్విస్ట్ చేసింది.

నేరుగా వెళ్తున్న బంతి కాస్త వికెట్లను తగిలింది. ఇదే సమయంలో నాన్‌స్ట్రైకర్ ఎండ్‌లో నిలబడి ఉన్న సునే లూస్ క్రీజ్ ధాటి వచ్చింది. ఆమె వెనక్కొయి తిరిగే సరికీ అంపైర్ ఔటివ్వడంతో షాక్ అయింది. రెప్పపాటులో జరిగిన ఈ సంఘటన క్రికెట్ ప్రేమికులను ఫిదా చేస్తుంది. ఈ మ్యాచ్ విషయానికి వస్తే ఇంగ్లండ్ అమ్మాయిలు 7 వికెట్ల తేడాతో సౌతాఫ్రికాపై గెలిచారు. టాస్ నెగ్గి బ్యాటింగ్‌కు వచ్చిన సఫారీ టీమ్ నిర్ణీత 20 ఓవర్లలో 124/6 స్కోరు మాత్రమే చేసింది. కెప్టెన్ లారా వోల్‌వర్ట్ (39 బాల్స్‌లో 3 ఫోర్లతో 42) సత్తా చాటగా.. మరిజేన్ కాప్ (26), అనెరీ డార్క్‌సెన్ (20 నాటౌట్) రాణించారు.

ఇంగ్లండ్ బౌలర్లలో సోఫీ ఎకిల్‌స్టోన్ రెండు వికెట్లు పడగొట్టింది. అనంతరం సివర్ బ్రంట్ (36 బాల్స్‌లో 6 ఫోర్లతో 48 నాటౌట్), డానీ వ్యాట్ (43 బాల్స్‌లో 4 ఫోర్లతో 43) మెరుపులతో ఇంగ్లండ్ 19.2 ఓవర్లలో 125/3 స్కోరు చేసి గెలిచింది. ఎకిల్‌స్టోన్‌కు ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్ అవార్డు లభించింది. ఆడిన రెండు మ్యాచ్‌ల్లో గెలిచిన ఇంగ్లిష్ టీమ్ 4 పాయింట్లతో గ్రూప్%-%బిలో టాప్ ప్లేస్‌లోకి వచ్చింది. ఒక గెలుపు, మరో ఓటమితో సౌతాఫ్రికా మూడో ప్లేస్‌లో ఉంది.

# ముల్తాన్ టెస్ట్ డ్రా.. ఒక్క రోజుకే జోస్యం చెప్పిన అశ్విన్



**హైదరాబాద్ పెన్ పవర్:** ముల్తాన్ వేదికగా జరుగుతున్న తొలి టెస్ట్ మ్యాచ్‌లో పాక్ బ్యాటర్లు చెలరేగి ఆడుతున్నారు. పిచ్ బౌలర్లకు సహకారం అందించకపోవడంతో పాక్ బ్యాటర్లు పరుగుల వరద పారిస్తున్నారు. ఓవర్‌కు ఐదారు పరుగుల చొప్పున వన్డే తరహాలో పరుగులు వస్తున్నాయి. ఓపెనర్ సైమ్ అయుబ్ (4)ను మూడో ఓవర్లోనే అట్కిన్సన్ ఔట్ చేసినా.. మసూద్, షఫీక్ రెండో వికెట్‌కు 253 రన్స్ జోడించారు. ప్రస్తుతం పాకిస్థాన్ 6 వికెట్ల నష్టానికి 432 పరుగులు చేసింది. క్రీజ్ లో సౌద్ షకీల్ (74),అఘా సల్మాన్ (27) ఉన్నారు.

ప్రస్తుతం 117 ఓవర్లలోనే 6 వికెట్ల నష్టానికి 432 పరుగులు చేసింది. ముల్తాన్ పిచ్‌పై బౌలర్లకు ఎలాంటి సహకారం లభించడం లేదు. స్వింగ్ సంగతి దేవుడెరుగు కనీస బౌన్స్ కూడా అవ్వట్లేదు. దాంతో బ్యాటర్లు అలవోకగా పరుగులు చేస్తున్నారు. తొలి రోజు ఆటలో భాగంగా షాన్ మసూద్, అబ్దుల్లా షఫీక్ వికెట్ పడగొట్టడానికి ఇంగ్లాండ్ నానా అవస్థలు పడింది. ఇదే విమర్శలకు దారితీస్తోంది. ఈ మ్యాచ్ పై టీమిండియా స్పిన్నర్ రవి చంద్రన్ అశ్విన్ ఒక్క రోజుకే మ్యాచ్ డ్రా అవుతుందని జోస్యం చెప్పాడు. మాస్టర్ మైండ్ అశ్విన్ అప్పుడే తన ప్రిడిక్షన్ చెప్పాడం ఆశ్చర్యం కలిగిస్తుంది. అశ్విన్ చెప్పాడంటే జరగాల్సిందే అని నెటిజన్స్ ఫిక్స్ అయిపోతున్నారు.

ఈ మ్యాచ్ విషయానికి మొదట బ్యాటింగ్ చేస్తున్న పాకిస్థాన్.. కెప్టెన్ షాన్ మసూద్ (151), ఓపెనర్ అబ్దుల్లా షఫీక్ (102) సెంచరీలతో సత్తా చాటడంతో ఇంగ్లండ్‌తో మొదలైన తొలి టెస్టులో పాకిస్తాన్ భారీ స్కోరు దిశగా సాగుతోంది. మరో

# విక్రమ్ సినిమా.. చివరి నిమిషంలో ఓటీటీ ట్విస్ట్

పార్వతి తిరువోతు తన స్టైల్‌తో మిమ్మల్ని థ్రిల్ చేస్తుంది





తమిళ స్టార్ హీరో విక్రమ్ మరియు పార్వతి తిరువోతు ప్రధాన పాత్రలలో నటించిన చిత్రం తంగలాన్. ఈ చిత్రం పా రంజిత్ దర్శకత్వంలో, ఆగస్టు 15న ప్రపంచవ్యాప్తంగా విడుదలైంది. యదార్థ సంఘటనల ఆధారంగా రూపొందిన ఈ సినిమా, విడుదల సమయంలో ప్రేక్షకుల నుండి మిశ్రమ స్పందన అందుకున్నప్పటికీ, కలెక్షన్ల పరంగా మాత్రం మంచి విజయాన్ని సాధించింది. ప్రపంచవ్యాప్తంగా ఈ చిత్రం రూ. 100 కోట్లకు పైగా వసూళ్లను రాబట్టింది. తంగలాన్ కథాంశం, బ్రిటీష్ కాలంలో కోలార్ గోల్డ్ ఫీల్డ్ ప్రాంతంలోని బంగారు గనుల చుట్టూ తిరుగుతుంది. ఈ గనులు అక్కడి గిరిజనుల జీవితాలపై ఎలాంటి ప్రభావాన్ని చూపించాయి, వారి ఆర్థిక పరిస్థితులు, సామాజిక సమస్యలు ఎలా మారాయి అనే విషయాలను దర్శకుడు పా రంజిత్ కళ్ళకు కట్టినట్టు తెరపై చూపించారు. సినిమాలోని విజువల్స్, ఎమోషన్స్ ప్రేక్షకులను కొంత మేరకు కదిలించాయి. %ూశ్రీంశీ =ఝఓ% - షాకింగ్: అగ్ర బ్యానర్ ధర్మ ప్రొడక్షన్స్‌కి ఏమైంది? విశేషం ఏమిటంటే, తంగలాన్ డిజిటల్ స్ట్రీమింగ్ హక్కులను ప్రముఖ ఓటీటీ సంస్థ నెట్‌ఫ్లిక్స్ ముందుగానే కొనుగోలు చేసింది. అయితే ఈ సినిమా డిజిటల్ స్ట్రీమింగ్ గురించి ప్రకటించినప్పటికీ, నెట్‌ఫ్లిక్స్‌లో ప్రసారం కాని పరిస్థితి ఏర్పడింది. లేటెస్ట్ గా వినిపిస్తున్న సమాచారం ప్రకారం, నెట్‌ఫ్లిక్స్ మరియు తంగలాన్ మేకర్స్ మధ్య కొన్ని ఆర్థిక సమస్యలు ఉన్నట్లు తెలుస్తోంది. ఈ కారణంగా తంగలాన్ డిజిటల్ హక్కుల ఒప్పందాన్ని నెట్‌ఫ్లిక్స్ రద్దు చేయనున్నట్లు టాక్. %ూశ్రీంశీ =ఝఓ% - డిజిటల్ లో కూడా దెబ్బ పడిందే.. టీజర్ లాంచ్ నుంచే మంచి బజ్ క్రియేట్ చేసిన ఈ సినిమాపై విడుదల తర్వాత వచ్చిన ఫలితం మాత్రం ఆశించిన స్థాయిలో లేకపోవడంతో, వారం రోజుల తర్వాత స్ట్రీమింగ్ హక్కుల విషయంలో ఈ పరిస్థితి ఏర్పడిందని అంటున్నారు. సినిమా విడుదల తరువాత పెద్దగా సక్సెస్ కాకపోతే ముందుగా నిర్ణయించిన డిజిటల్ రైట్స్ రేట్లను ఓటీటీ సంస్థలు తగ్గించడం ఇప్పుడు ఓ సర్వసాధారణ విషయమైపోయింది. బహుశా తంగలాన్ విషయంలో కూడా ఇదే జరగిందనే టాక్ వినిపిస్తోంది. %ూశ్రీంశీ =ఝఓ% - హీరోయిన్ తో శ్రీనువైట్ల ఫీట్లే చేయించినట్లున్నాడు? తాజాగా వచ్చిన సమాచారం ప్రకారం, తంగలాన్ డిజిటల్ రైట్స్ ను అమెజాన్ ప్రైమ్ వీడియో కొనుగోలు చేసిందట. త్వరలోనే ఈ చిత్రాన్ని అమెజాన్ ప్రైమ్‌లో స్ట్రీమింగ్ చేయనున్నారు. నెట్‌ఫ్లిక్స్ నుండి అమెజాన్ ప్రైమ్ కు డిజిటల్ రైట్స్ మారడం ఇప్పుడు సినిమా వర్గాల్లో హాట్ టాపిక్ గా మారింది. అమెజాన్ ప్రైమ్ ఈ సినిమాను స్ట్రీమింగ్ కు తీసుకురావడం వల్ల మేకర్స్ కు కూడా మంచి ఆదాయం వచ్చే అవకాశం ఉందని అంటున్నారు. ఇక సినిమా బాక్సాఫీస్ ఫలితాలు ఎలా ఉన్నా, ఓటీటీ ప్లాట్‌ఫార్మ్ లో తంగలాన్ కి మంచి రెస్పాన్స్ వస్తుందనే అంచనాలు ఉన్నాయి.

రకుల్ ప్రీత్ సింగ్ స్టైల్ ఎంపికలు కేవలం ఇరెసిస్టిబుల్



On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, Published at D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Printed by GANTYADA APPARAO, Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLICATIONS, D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Editor: G.APPARAO, (Responsible for selection of news under the PRB Act ) RNI : APTEL/2014/58046 e-mail:penpower9@gmail.com